ప్రజాశక్తి

గురువారం 14 ఆగస్టు 2025 | 5 | అనంతపురం





కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు



తాగడానికి పర్మిట్ రూమ్..!

ఓపెన్ డ్రింకింగ్ పెరిగిందని పర్మిట్‌కి అనుమతి

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

ఇప్పటికే మద్యం అమ్మకాలు విచ్చల విడిగా అయిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల వద్దనే మందు తాగేందుకు వీలుగా పర్మిట్ రూములకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి అనంతపురం జల్లాలో ఇప్పటికే అనధికారికంగా అన్ని మద్యం దుకాణాల్లో విచ్చలవిడిగా పర్మిట్ రూములు నడుస్తూ వచ్చాయి. ఇక నుంచి అధికారికంగా అనుమతులిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జరీ చేయడంతో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగిన విషయం తెలిసిందే. ఎటువంటి అధికారిక అనుమతుల్లేకున్నా అనంతపురం నగరంలోని అన్ని మద్యం దుకాణాల్లో పర్మిట్ రూములు నడుస్తూ వచ్చాయి. ఎక్సైజ్ అధికారులు కూడా వాటి వైపు కన్నెత్తి చూసి చర్యలు తీసుకున్నది లేదు. ఆరుబయట ప్రాంతాల్లో మద్యం తాగుతున్న వారిపై పోలీసులు దాడులు చేసి జరిమానాలను విధించేవారు. ఇదే కారణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చూపించి పర్మిట్ రూములకు అనుమతిస్తున్నట్టు ప్రకటించింది.

పర్మిట్ పొందాలంటే అదనంగా చెల్లించాల్సిందే

పర్మిట్ రూములు పొందాలంటే షాపు నిర్వాహకులు అదనంగా డబ్బులను ఎక్సైజ్ శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. రూ.55 లక్షల ట్యాక్స్ స్లాబ్‌లోనున్న ఎ4 దుకాణానికి ఐదు లక్షల రూపాయలు, రూ.65 లక్షల నుంచి రూ.85 లక్షల్లోపు ట్యాక్స్ స్లాబ్‌లోనున్న దుకాణానికి రూ.7.50 లక్షలు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్సును చెల్లించాల్సి ఉంటుంది. ఇది కట్టిన వారికి పర్మిట్ రూమ్‌కు అనుమతిస్తారు. వెయ్యి చదరపు అడుగుల్లోపు ఈ పర్మిట్ రూమును ఏర్పాటు చేసుకుని తినుబండారాలు అమ్ముకునేందుకు అనుమతినిస్తారు. ఇక పర్మిట్ రూములు కూడా అనధికారికంగా బార్లను తలపించే వీలుంది.

మరింతగా అమ్మకాలకు అవకాశం

రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను నియంత్రిస్తామని ప్రకటనలివ్వడం వరకే పరిమితమవుతోంది. ఇక నుంచి మద్యం దుకాణాల



వద్దనే తాగడానికి కూడా అనుమతులిస్తుండటంతో మద్యం అమ్మకాలు మరింత జోరందుకోనున్నాయి. ఇప్పటికే ఊరురా బెల్టు షాపులు నడుస్తున్నాయి. వాటి కోసం జల్లాలో అధికార పార్టీలో కుమ్ములాటలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని మహిళా సంఘాలు పెద్దఎత్తున తప్పు బడుతున్నాయి. ఇప్పటికే మద్యం అమ్మకాలు విచ్చల విడి కావడంతో అనేక అఘాయిత్యాలు జరుగుతుంటే నియంత్రించకపోగా పెంచే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు చేయడం సరికాదని మండిపడుతున్నాయి.

ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో ఆట కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు అనంతపురం కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఆటో రంగాన్ని ఎంచుకుని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఆదుకుంటామని హామీ ఇచ్చిందన్నారు. ఇంత వరకు ఎలాంటి సాయమూ ప్రభుత్వం నుంచి అందలేదన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే, ఆటో కార్మికులకు పూర్తిగా ఉపాధి నిర్వీర్యం అవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికునికి వాహన మిత్ర పథకం ద్వారా సంవత్సరానికి రూ.25వేలు ఇవ్వాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై విధించిన వ్యాట్‌ను తగ్గించాలన్నారు. జీవో 21న రద్దు చేయాలన్నారు. అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలన్నారు. వాహన కొనుగోలు కోసం బ్యాంకు ద్వారా 4 లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఓలా ఓవర్ రాపిడో కంపెనీలు నడుపుతున్న యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం డిఆర్‌ఒను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏటీఎం నాగరాజు, నగర అధ్యక్షులు వెంకటనారాయణ, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ అజాం బాషా, ఎన్టీఆర్ శీనా, కోశాధికారి ఆదినారాయణ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఎఐపిఎస్ నమోదులో జాప్యం

ప్రజాశక్తి-యల్లనూరు

మండలంలోని వివిధ బ్యాంకు ఖాతాదారుల లావాదేవీలు ప్రక్రియ కొనసాగించేందుకు చేతి వేళ్ల(ఎఐపిఎస్) నమోదు జాప్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎఐపిఎస్ నమోదు కోసం ఖాతాదారులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇదివరకే కొందరు ఖాతాదారులు ఈ దరఖాస్తులను బ్యాంకు అధికారులకు సమర్పించారు. ఇవి ఇచ్చి నెలలు కావస్తున్నా బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదు. కేవలం వ్యవసాయ, బంగారు రుణాల కోసం బ్యాంకుకు వచ్చే వారికే ప్రాధాన్యత ఇస్తూ ఎఐపిఎస్ వారి సమస్యలను గాలికొదిలేస్తున్నారు. బ్యాంకులో లావాదేవీలు జరగని ఖాతాదారులకు వేలిముద్రలు పడక ఖాతా నుంచి డబ్బులు తీసుకోలేకపోతున్నారు. బ్యాంకు సిబ్బందికి ఎఐపిఎస్ దరఖాస్తులను తీసుకోవడం, పక్కన పడేయడం అలావాటు అయ్యిందని కొందరు ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత బ్యాంకుల ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారుల ఎఐపిఎస్ దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వండి

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండల పరిధిలోని జంతులూరు గ్రామం వద్ద దళితులకు కేటాయించిన భూమిని ఎస్సీలకే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు చిన్న ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ చంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నాడు తహశీల్దార్ శ్రీధర్‌మూర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 256 సర్వే నెంబర్లు ఉన్న 5 ఎకరాల భూమిలో దళితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ భూమిని ఇటీవల విఆర్‌ఒ తన భార్య పేరుపై రికార్డులు మార్చుకున్నారని చెప్పారు. సంబంధిత విఆర్‌ఒపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు.

అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-గుత్తి

దుకాణదారులు తినుబండారాలను ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని తూనికలు, కొలతల ఇన్‌స్పెక్టర్ వైజి.శంకర్ హెచ్చరించారు. గుత్తి రైల్వేస్టేషన్‌లోని దుకాణదారుడు ఓ ప్రయాణికుడికి కూల్ డ్రింక్ బాటిల్, బిస్కెట్ ప్యాకెట్‌ను అధిక ధరకు విక్రయించాడు. దీంతో అతడు విక్రయదారునిపై ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేశాడు. దీంతో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వైజి.శంకర్ బుధవారం ఆన్‌లైన్ ద్వారానే రైల్వే స్టేషన్‌లోని దుకాణదారుడు రూ. 5వేలు అపరాధ రుసుం చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. .

పందులను పట్టణానికి దూరంగా తరలించండి

ప్రజాశక్తి-గుత్తి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పందులను మున్సిపాలిటీకి దూరంగా పెంచాలని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా పెంపకందారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన బుధవారం పందుల పెంపకందారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో పందుల పెంపకం, సంరక్షణ చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీ వార్డుల్లో పందులు సంచరిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, శానిటరీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

'కాఫీ తాగుదాం.. సమస్యలపై చర్చిద్దాం'..!

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

'కాఫీ తాగుదాం.. కలిసిమెలిసి నడుద్దాం...' అంటూ పలు శాఖల ఉద్యోగులు బుధవారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఎపి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆదేశాల మేరకు బుధవారం ఆ సంఘం తాలుకా అధ్యక్షులు వార్డెన్ నాగరాజు ఆధ్వర్యంలో 'కాఫీ తాగుదాం' కార్యక్రమం చేపట్టారు. ఎస్‌టిఒ దంపెట్ల శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ కొత్తపల్లి రమేష్, వసతి గృహం అధికారి ధనుంజయ, ఎంపిడిఒ కార్యాలయ సూపరింటెండెంట్ సుధాకర్, ఇతర ఉద్యోగులు కలిసి సబ్‌ట్రెజరీ కార్యాలయంలో సమావేశమై కాఫీ తాగుతూ చర్చించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

'సర్పంచ్ సంవాద్'లో వజ్రకరూరు సర్పంచ్‌కు ప్రథమ స్థానం



ప్రజాశక్తి-ఉరవకొండ

'సర్పంచ్ సంవాద్' ఆప్ ద్వారా దేశం మొత్తం మీద ఉండే సర్పంచులందరికీ ప్రతి నెలా ఒక థీమ్ ద్వారా గ్రామంలో జరిగే కార్యక్రమాల గురించి పోటీలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ పోటీల్లో గత జులై నెలలో వజ్రకరూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి మోనాలిసా గ్రామంలో చేసిన పనులపై ఒక వీడియో ప్రజెంటేషన్ చేశారు. అది దేశంలోనే ప్రథమ బహుమతికి ఎంపిక కాగా రూ. 35వేలు నగదు బహుమతి అందింది. తన వీడియోకు దేశంలోనే ప్రథమ బహుమతి రావడం చాలా సంతోషంగా ఉందని సర్పంచి మోనాలిసా తెలిపారు.



ఆగస్టు 15 వేడుకల ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రతిష్టాత్మకంగా పంద్రాగస్టు వేడుకలు

ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించే జిల్లా స్థాయి పంద్రాగస్టు వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఈనెల 15న జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఎఆర్ ఎఎస్పీ ఇలియాజ్ బాషా, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్‌తో బుధవారం సాయంత్రం పరిశీలించారు. పోలీసు కవాతు, ఇతర రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారన్నారు. దేశభక్తి ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే విధంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా శకటాల ప్రదర్శన, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమం ప్రారంభం నుంచి జాతీయ గేయం ముగింపు వరకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతున్న మోడీ

◆అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో నష్టం ◆వాణిజ్య ఒప్పందాల ప్రతులు దహనం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశంలోని వ్యవసాయ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని రైతు, కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు, అధిక టారీఫ్‌కు వ్యతిరేకంగా అనంతపురం టవర్ క్లాక్ వద్ద రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నాడు నిరసన తెలిపారు. వాణిజ్య ఒప్పందాల అగ్రిమెంట్ పత్రాలను దహనం చేసి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రంప్, మోడీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రైతాంగం, కార్మికులు ప్రజలు దేశ వ్యాప్తంగా నిరసన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల భారత వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు. గతంలో గాట్, డంకెల్, ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలు మాదిరే ఈ ఒప్పందాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఒప్పందాల వల్ల కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూరతాయి తప్పా రైతాంగానికి ఎలాంటి



అమెరికాతో చేసుకున్న ఒప్పంద ప్రతులను దహనం చేస్తున్న రైతుసంఘాల నాయకులు

ప్రయోజనం ఉండదన్నారు. యంత్రాలు అమ్ముకోవటానికి, వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ చేసుకోవటానికి వీలుగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కార్పొరేట్ కంపెనీలకు మేలు చేస్తాయన్నారు. 10 సంవత్సరాల నాటి ట్రాక్టర్లను రద్దు చేయాలని, వాటి స్థానంలో కొత్త ట్రాక్టర్లు కొనుగోలు చేయాలని రైతులను ఆదేశించే విధానాలు దుర్మార్గమని విమర్శించారు. వ్యవసాయన్ని నాశనం చేసి భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే చర్యలు తగదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు మోతతో దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలో కూరుకు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టేలా బహుళ జాతి సంస్థలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు లొంగి వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ట్రంపు సుంకాలను రద్దు చేసేలా ఆయనపై ఒత్తిడి తేవాల్సి ఉందన్నారు. అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి, జిల్లా నాయకులు వెంకటనారాయణ, లతీఫ్, రైతుసంఘం జిల్లా నాయకులు బిహెచ్.రాయుడు, డి.చంద్రశేఖర్ రెడ్డి, రాము, లక్ష్మీనారాయణ, లక్ష్మీనరసమ్మ, ఆదిరెడ్డి, జిలాన్, రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి రాయుడు, రామకృష్ణారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'మీ సమస్య-మా బాధ్యత'



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-రాప్తాడు

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఎంతో కృషి చేస్తు న్నారని టిడిపి మండల కన్వీనర్ కొండప్ప తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో 'మీ సమస్య-మా బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. కొండప్ప మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరించడానికే ఈ కార్యక్రమం చేపట్టామ న్నారు. ఈ సందర్భంగా కొత్తగా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని పలు వురు కోరారు. స్పందించిన తహశీల్దార్ విజయకుమారి, ఎంపిడిఒ విజయలక్ష్మి పరిశీలంచి అర్హులంద రికీ న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి తిరుపాలు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కిష్ట, సహకార ప్రెసిడెంట్ మరూరు గోపాల్, గంగలకుంట రమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలోని బి.యాలేరు గ్రామ సచివాలయంలో 'మీ సమస్య-మా బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశంతో పని చేస్తున్నామన్నారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ గడిపూటి కృష్ణమోహన్ చౌదరి, నాయకులు వెంకటనారాయణ, వడ్డే నాగేంద్ర, శశాంక్‌చౌదరి, బిల్లే బాలఉజ్జినప్ప, వెంకటేశులు, రామకృష్ణ, ఈశ్వరయ్య, సుధాకర్, పెద్దన్న, మొద్దు రామంజి, ఈడిగ శివయ్య పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్య పెంచాలని ఎపిఒ తులసిప్రసాద్ టిఎలకు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎపిఒ మాట్లాడుతూ ఉపాధిలో ఫారం పాండ్‌లు తవ్వాలని, కూలీలకు కనీస వేతనం రూ. 300 వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. పశువుల షెడ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈసీ అంజనకుమార్, బిఎఫ్‌టి, ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

గుంతకల్లు రూరల్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌లలో పదో తరగతి, ఆపై చదివిన నిరుద్యోగ యువతీ, యువకులకు ల్యాండ్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్, ఎలక్ట్రీషియన్, తదితర కోర్సుల్లో 45 రోజుల శిక్షణ ఇస్తున్నట్లు నాక్ సెంటర్ ఇన్‌ఛార్జి ఎస్.సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. 16-45 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి రూ. 18 నుంచి రూ. 35 వేల వేతనంతో ఉద్యోగావకాశాలు కల్పిస్తామ న్నారు. ఆసక్తి ఉన్న వారు పట్టణంలోని గుత్తి రోడ్డులో ఉన్న నాక్ సెంటర్‌లో లేదా 70138 58450, 80967 63970 నెంబర్లలో సంప్రదించాలన్నారు.



అవయవదాన పత్రాలను అందిస్తున్న కుటుంబ సభ్యులు

టివి.రెడ్డికి సతీవియోగం

వైద్యకళాశాలకు భౌతికకాయం అప్పగింత

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ప్రముఖ సాహితీవేత్త, సామాజికవేత్త, తెలుగు వెలుగు సాహితి సంస్థ వ్యవస్థాపకులు తాడిపత్రి వెంకటరెడ్డి అలియాస్ టివి.రెడ్డి భార్య వడ్ల రాజమ్మ(62) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మానవతా సంస్థ తరిమల అమర్నాథ్‌రెడ్డి, గురునాథ్, సలీం, విజయ కుమార్, అల్తాఫ్, ఆశ్రయ కృష్ణారెడ్డి, జూటూరు షరీఫ్, వివిధ స్వచ్ఛంధ, సాహితీ సంస్థల ప్రతినిధులు రాజమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మృతదేహాన్ని బుధవా రం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందజేశారు. వివరాలు.. నగరం లోని నిర్మలానందనగర్‌కు చెందిన వడ్ల రాజమ్మ రిటైర్డ్ అంగన్వాడీ టీచర్. ఊపిరితిత్తుల్లో సమస్య వల్ల సోమవారం అర్ధరాత్రి శ్వాస తీసుకోవడానికి అవస్థ పడుతూ మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని భర్త టివి.రెడ్డి వైద్య కళాశాలకు ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత వారి ఇంటి నుంచి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహనంలో ప్రభుత్వ వైద్య కళాశాలకు తీసుకెళ్లారు. సాయి ట్రస్ట్ అధక్షుడు విజయసాయి కుమార్, రాజమ్మ కుమార్తె సుజాత, కుటుంబ సభ్యులు అధికార లాంఛనాలు పూర్తి చేసి అప్పగించారు. అనంతరం ప్రిన్సిపల్ ఆమె కుటుంబ సభ్యులకు ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైద్య కళాశాల సిబ్బంది, రాజమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భూ అభివృద్ధి, 'ఉపాధి'పై రైతులకు అవగాహన

నార్పల : ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఐటిసి సాడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. డిఆర్పి దామోదర్, కోఆర్డినేటర్ రంగారెడ్డి, సిఒ దామోదర్ భూ అభివృద్ధి, ఉపాధి హామీ పథకం రైతులకు ఎలా అనుసంధానం చేయవచ్చు, భూసారాన్ని ఎలా పెంచవచ్చు, పంట మార్పిడి, జీవవైవిధ్యం, వాటర్ సైకిల్ ఆర్గానిక్ ఫార్మింగ్, పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మమతాదేవి ఉపాధి హామీ సిబ్బంది, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పాడి పశువులకు రాయితీతో పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని పాడి పశువుల రైతులకు 50 శాతం రాయితీపై పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి రూ. 1110 విలువ చేసే 50 కిలోల పౌష్టికాహారం ప్యాకెట్‌ను రూ. 555 చొప్పున పంపిణీ చేశారు. ఇది పశువులకు అందించడం వల్ల పాల ఉత్పత్తి, వెన్న శాతం పెరిగి రైతులు మంచి ఆదాయం పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ మల్లికార్జున, రైతులు తిమ్మప్ప, ప్రభు, రవి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

మాతా, శిశు మరణాలు జరిగితే సహించం

డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రభుత్వ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యసేవలు అందించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి ఆదేశించారు. ఆమె బుధవారం నగరంలోని తన కార్యాలయం నుంచి జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు, అమలుపై సమీక్షించారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని, ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఆరోగ్య కేంద్రాల్లో ఉండి వంద శాతం వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు, మందుల పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, 104, సంచార వైద్య సేవలు వాహనాల వైద్యులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ ఈబీ దేవి

సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి గర్భిణుల పేర్లను నమోదు చేసి వారికి అవసమైన సేవలు అందించాలన్నారు. హై రిస్క్ గర్భిణులను గుర్తించి సత్వర సేవలు అందించాలని, ఇకపై మాతా, శిశు మరణాలు జరిగితే సహించబోమని హెచ్చరించారు. ఆడపిల్లల ప్రాముఖ్యతపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలను నివారించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

IN THE COURT OF THE 2nd A.D.J AT BALLARI.
I.C.NO. 01/ 2023

BETWEEN:
Sri.Bandi Suresh Babu ...**Petitioner**
And
Laxmi Sai Trading and others ...**Respondents**

NOTICE

To,
Respondent No. R.21, 25, 26, 28, to 168:-

R.21:C.Sathynarayanna S/o C.Naganna, Major Ariculturist R/o P.C.Papili (Post) Village Uravakonda Taluk, Anantapur District A.P.
R.25:B.P.Manjayya S/o Late,B.P.Basavayya Gouda Major Ariculturist R/o Bhramasamudra Village Rayadurgam Taluk, Anantapur District.A.P.
R.26:C.Pompapathi S/o C.Naganna Major Agriculturist R/o P.C.Papili (Post) Village, Uravitkonda Taluk, Anantapur District.A.P.
R.28 To 168
R.28: D.S.Gadhilinga S/o Adibana Channappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.29:Rajashekar S/o Reddylu Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.30:Govinda S/o Banni Venukalappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.31:Ramadasu S/o Katappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.32:Honnura S/o Vandrayya Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.33:Jagadhish Reddy S/o Reddy Erappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgiun taluk, Anantapur District A.P.
R.34:Vandrayya S/o Nanchayya Major Agriculturist R/o Oddarampurarn village Rayadurgam taluk, Anantapur District A.P.
R.35:Kadhar Basha S/o Hassan Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.36:Venkatesh S/o Honurswamy Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.37:Nagaraju S/o China Mallappa Major Agriculturist R/o Oddarampurtuu village Rayadurgam taluk, Anantapur District A.P.
R.38:Anjunayya S/o Kallappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.39:Basavaraju S/o Thokula Vandarappa Major Agriculturist R/o Oddantinpurtun village Rayadurgam taluk, Anantapur District A.P.
R.40:Shashidhar S/o Kuruba Hanumappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.41:Sunkanna S/o Goraballu Honurswamy Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.42:Nagaraj S/o Aggadi Kattappa Major Agriculturist R/o Oddartunpuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.43:Govinda S/o Kattappa Major Agriculturist Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.44:Ramanjuni S/o Govindappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.45:Ashok S/o Chamundamma Major Agriculturist R/o Oddarampurtan village Rayadurgam taluk, Anantapur District A.P.
R.46:Laxminarayana S/o Not Known Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.47:Nagaraj S/o Not Konwn Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.48:Yuvaraj S/o Ramanjuneyallu Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.49:Maresh S/o Salina Mukappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.50: Ramu Pujari S/o Anjuncyya Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.51: Store Ramanjuni S/o Yamaraju Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.52: Hanumantha Driver S/o Chinna Thimmappa, Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.53: Yeriswamy S/o Thimappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.54:Dasari Danappa S/o Odanemkallappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.55:Yamaraju S/o Chion Govindappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.56:Eshwar Reddy S/o Purshothamm Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.57:Venkatesh S/o Thalamula Dhannappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.58:Bhimayya S/o China Nagappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.59:Devendra S/o Honnappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.60:Rajkumar S/o Chin21a Nagappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.61:Seenappa S/o Yamaraju Major Agriculturist R/o Oddarampuram village Rayadurgant taluk, Anantapur District A.P.
R.62:Shivaliaga S/o Galeppa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.63:Konala Rao S/0 Chinna Nagappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.64:Yallappa S/o Hondrappa Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.65:Ramanjini Kuravalli S/o Not Konwn Major Agriculturist R/o Oddarampuram village Rayadurgam taluk, Anantapur District A.P.
R.66:Harikristma S/o Chinna Gudimay, Major Agriculturist R/o Kunivalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.67: Nagaraju Yallagonda S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.68:Hanumantha Goplapuram S/o Hanurswamy Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.69:Navyya S/o Kattayya Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.70:Hondrappa S/o Jamuru Alam Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.71:Odanala Malli S/o Odanna Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.72:Yesu Vadde S/o Nagaraiu Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.73:Rrangayya S/o Sraswathi Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.74:Sunkanna S/o Ballaji Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.75:Dhanujaya Reddy S/o Balaram Reddy Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.76:Pulakurthi S/o Lingappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.77:Vadde Nagendra S/o Vadde Yeriswamv Major Agriculturist R/o Kuruvalli village Rayadargam taluk, Anantapur District A.P.
R.78:HonuntSwamy S/o Etlapuram Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.79:Basayya S/o Katayya Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.80:Linganna Yalamagonda S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.81:Nagesh S/o Mpallingappa Aludu Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.82:Sukendra Reddy S/o Shulappa, Major Agriculturist R/o Kunuvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.83:Chinna Dugayya S/o Swanthanna Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.84:Hanumantha Chini Minalli S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.85:Dugayya S/o Oddu Swanthnallu Major Agriculturist R/o Kuruvalli village Rayadtagam taluk, Anantapur District A.P.
R.86:Anjineyallu S/o Kotturu Honurswarny Major Agriculturist R/o Kuruvalli Rayadurgarn taluk, Anantapur District A.P.
R.87:Rudranna S/o Eranna Major Agriculturist R/o Kurtivalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.88:Hanumantha Minipalli S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.89:Thipeswamy S/o Jangamayya Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.90:Nagaraju S/o Kavali Thimappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.91:Dana Dasu yalagonda S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgeete taluk, Anantapur District A.P.
R.92:Raketla Anjinappa S/o Sunkanna Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.93:Narayani S/o Narashimallu Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.94:Honuraswamy S/o Marrenna Thalipaku Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.95:Gopala Setty Kottam S/o Parvathamma Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.96:Thimanna S/o Hondrappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.97:Obaleshu S/o Kavali Hanumappa Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.98:Kandita Laxminna S/o Kanteppa, Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.99:Solapur Venkatareddy S/o Guslima Govinda Major Agriculturist Rio Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.100:Yerriswamy S/o Kumbari Marrekka Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.101:Seena S/o Erappa, Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.102:Rudrayya S/o Kattayya Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.103:Kavali Hanumantha S/o Not Konwnn Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.104:Jayarama Reddy S/o Sheshadhri Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.105:Kavalli Ramanjini S/o Kavalli Laxmanna Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.106:Rajappa Panchar Shop S/0 Honurswamy Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.107:Basayy S/o Kattayya Major Agriculturist R/o Kuruvalli village Rayadurgam taluk, Anantapur District A.P.
R.108:Rayya Reddy Ramakallu S/o Krishna Reddy Major Agriculturist R/o Chandragiri Rayadurgam taluk, Anantapur District A.P.
R.109:Vera Reddy Ramakallu S/o Krishna Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.110:Hanumantha Reddy S/o Rudra Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.111:G.Ragavendra Reddy S/o G.Narayana Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.112:Y.Nagaraju Reddy S/o Thimma Reddy Major Agriculturist R/o Chandragiri village taluk, Anantapur District A.P.
R.113:Hotel Mabu S/o Hasensab Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.114:Y.Nagaraj Reddy S/o Thima Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.115:P.Hanumantha Reedy Pulakurthi S/o Narasimha Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.116:Hanunathamma Raketla S/o Sunkappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.117:C.Gangi Reedy S/o C.Ragunath Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.118:Yalagonda Venkatesh S/o Hondrappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.119:Hondrappa S/o Sanna Manasalappa, Major Agriculturist R/o Chandragiri village Rayadurguon taluk, Anantapur District A.P.
R.120:Ramappa S/o Odha Eranna Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.121:Devenedra Upparallu S/o Anjuneyya Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.122:Mahamad Alli S/o Valisab Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.123:Lakshmanna S/o Narashimappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.124:Venkatesh S/o Narashimappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.125:Ramadasu. S/o Krishnappa Bommanahalli Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.126:Anand Yalamagonda S/o Hondrappa Major Agriculturist R/o Chandragiril village Rayadurgam taluk, Anantapur District A.P.
R.127:Sharmasvali S/o Kajahusen Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.128:Chinayerriswamy S/o Belagurappa, Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.129:Hanumappa S/o Hanumakka Major Agriculturist R/o Chandragiri village Rayadurgiun taluk, Anantapur District A.P.
R.130:Vdde Naganna S/o Thimappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.131:Honuraswamy S/o Belagurappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.132:Ramanji S/o Belagurappa, Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.133:Ramachandra S/o Guni Major Agriculturist R/o Chandragiri village Rayadurgiun taluk, Anantapur District A.P.
R.134:Mabusab S/o Nabisab Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.135:Anji S/o Kavu Hanumantha Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.136:Vadde Marreppa S/o Marrekka Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.137:Pedda Yerriswamy S/o Belam Guru Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.138:Chad Basha S/o Sarasab Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.139:Praladha S/o Thima Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.140:Hondrappa S/o Koranna Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.141:Hondrappa S/o Thathappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.142:Laxmana S/o Not Konwnn Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.143:Marrenna Belam S/o Not Konwnn Major Agriculturist Rio Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.144:M.Sanjiva Reddy Rio Suryanarayanna Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.145:Chakali Veeresh S/o Mallakka Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.146:Kulayaswamy S/o China Mallagaru Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.147:Hanumantha Reddy S/o Venkata Reddy Major Agriculturist R/o Chandragiri Rayadurgam taluk, Anantapur District A.P.
R.148:Honuraswamy S/o Gulem Gangappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.149:Veresh S/o Belam Guru Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.150: Ramanjini S/o Belurugaru Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.151:Suri S/o Duganna Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.152:Hasaan S/o Honursab Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.153:Dugappa S/o Maleshaiah Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.154:G.Ramakrishna Reddy S/o G.Venkata Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.155:Belagaru Mallikarjuip S/o Belagaru Major Agriculturist R/o Charidragiri village Rayadurgarn taluk, Anantapur District A.P.
R.156:C.Thama Reddy S/9 Voma Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.157:Ramesh S/o Lakshmidevi Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.158:Bosanna S/0 ,Kamarappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.159:Shabuddin S/o Not Konwnn Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.160:Husendranara Chandra S/o Nyashimappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.161:Bujji @ Bajji S/o Gudisala Gangappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.162:Chinthakuntta C.Gopal Reddy S/o C.Sanjiva Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.163:Yalagunda Sunkanna S/o Peda Malingappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.164:Basava Baraki S/o Sanna Nagappa Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.165:Chinthakunta Hanumatha Reddy S/o Narayana Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.166:Yeriswamy Gyuru S/o Mallayya Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.167:Hulugappa Upparall S/o Yallayya Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.168:Bramandha Reddy S/o Veera Reddy Major Agriculturist R/o Chandragiri village Rayadurgam taluk, Anantapur District A.P.
R.238:Damuri Yerriswamy S/o Thipeswamy Major Agriculturist R/o Y.Bhudhyall village Ballari taluk, Ballari District.

Whereas, the above named Petitioner has filed the above suit against you and others seeking decrletion he is insolvent of himself. you are hereby directed to appear in this court person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be instructed and able to answer all such question of the day of 01-09-2025 at 11 '0' Clock in the noon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to deny in support of your defence. Take notice that its default of your appearance on the day before mentioned suit will be heard and determined in your absence. Given under my hand and the seal of the court this 1st day of August 2025

(By order of the court)

(Kalyan Kumar) Advocate for the petitioner | **Shirestedar** chief Administrative Officer, 2nd addl. Dt Judge, Ballari

‘అనంతలో నా అభివృద్ధి పదిలం’

మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మున్సిపల్ ఛైర్మన్‌గా, ఎమ్మెల్యేగా తన హయాంలో అనంతపురం నగరంలో జరిగిన అభివృద్ధి ఎప్పటికీ పదిలంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమాజం, ప్రజల అభివద్ధికి తన వంతు సేవ చేయాలనేదే తన ఆలోచన అన్నారు. ఇటీవల కొందరు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించేది లేదన్నారు. తాను మౌనంగా ఉన్నానంటే అది చేతగానితనం కాదని, అన్నీ వదిలేస్తే ఊహలకు అందనని తెలిపారు. తాను ప్రజాప్రతినిధిగా



ఉన్న సమయంలో నియోజకవర్గంలో ఎప్పు డూ లేనంత అభివృద్ధి చేశానన్నారు. నగరంలో రోడ్లు కాలువలు, నేషనల్ పార్క్, పార్కులలో జిమ్, కమ్యూనిటీ హాల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే తన హయంలో జరిగిన అభివృద్ధి చాలా ఉందన్నారు. అవే సంస్థ ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే సమావేశంపై కొందరు విమర్శలు చేయడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అవే సమావేశం జరుగుతుందన్నారు.

విద్యుత్ సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని చెలిమేపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆ గ్రామస్తులు స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. వారు మాట్లాడుతూ ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని, దీనికి తోడు విద్యుత్ తీగలు దెబ్బతిన్నాయన్నారు. ఇటీవల కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు విద్యుత్ తీగలు తెగి పడటంతో ఓ పెంపుడు కుక్క మృతిచెందని వాపోయారు. ఆ సమయంలో ఇళ్లల్లో నుంచి ఎవరూ బయటకు రాకపోవడంతో



విద్యుత్ కార్యాలయం ముందు బైఠాయించిన ప్రజలు

త్రుటిలో పెను ప్రమాదం తప్పిందన్నారు. మధ్యాహ్నం 1 గంట అయినా మండల విద్యుత్ శాఖ అధికారి కార్యాలయానికి రాకపోవడంతో ప్రజలు వెనుదిరిగారు. ఈ విషయంపై విద్యుత్ అధికారిని వివరణ కోరగా పాత విద్యుత్ స్తంభాలను పరిశీలిస్తామని, అవసరం మేరకు నూతన స్తంభాల ఏర్పాటుయు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

రైతులందరికీ ‘అన్నదాత సుఖీభవ’ అందాలి

ప్రజాశక్తి-ఉరవకొండ

మండల వ్యాప్తంగా రైతులందరికీ అన్నదాత సుఖీభవ అందేలా చూడాలని తహశీల్దార్ రమా దేవి, మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సిబ్బందిని ఆదేశించారు. విడపనకల్లు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రెవెన్యూ, వ్యవసాయ సిబ్బందికి కోఆర్డినేషన్ సమీక్ష నిర్వహించారు. తహశీ ల్దార్, ఏవో మాట్లాడుతూ ఈ పంట నమోదు వంద శాతం పూర్తి చేయాలని, కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 15 మందికి కౌలుదారు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. ఈ క్రాప్ నమోదు పారదర్శకంగా చేపట్టాలన్నారు. మాలాపురం, విడపనకల్లుపొలాల్లో ‘పొలం పిలుస్తోంది’ చేపట్టారు. కంది పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ చంద్రమోహన్, ఎఇఒ కైలాస్, ఆర్‌ఎస్‌కె సిబ్బంది రమేష్, షెక్షావలి, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో వద్ద ఎన్ఎంయుఎ ధర్నా

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద బుధవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్, ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎపి ఎన్జీవో అసోసియేషన్ కార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ ఎన్ఎంయుఎ ధర్నాకు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఎన్ఎంయుఎ సభ్యులు మాట్లాడుతూ బకాయి డిఎలు చెల్లించాలని, వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఆర్టీసీ స్థలాలను ప్రయివేట్ సంస్థలకు ఇస్తూ జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రీజనల్ నాయకులు సిద్దేశ్వరులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, తిప్పేస్వామి, ఛైర్మన్ కెఎస్.వలి, అడ్వైజర్ ఎర్రిస్వామి, గ్యారేజ్ అధ్యక్షులు దూద్‌పీరా పాల్గొన్నారు.



జెవివి సమావేశంలో మాట్లాడుతున్న శివానంద

జెవివి కార్యవర్గం ఎన్నిక

రాయదుర్గం : జన విజ్ఞాన వేదిక రాయదుర్గం ప్రాంతీయ శాఖ అధ్యక్షులుగా మద్దిలేటి శివానంద, ప్రధాన కార్య దర్శిగా కె.నాగరాజు ఎన్నికయ్యారు. పట్టణంలోని సమైక్యాంధ్ర భవన్‌లో వీరేష్ అధ్యక్షతన నిర్వహించిన సభ్యులు వీరిని ఎనుకున్నారు. శివానంద ఆర్టీసీ కండక్టర్. గతంలో పాత్రికేయుడిగా పనిచేశారు. సేవా కార్యక్రమా ల్లో పాల్గొంటున్నారు. శివానంద మాట్లాడుతూ జెవివి ద్వారా ప్రజల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు, మూఢ నమ్మకాలు తొలగించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాగరాజు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచే స్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. సంఘం ఉపాధ్యక్షులు గా ఎం.తిప్పేస్వామి, కోశాధికారిగా భీమేష్‌లను ఎన్నుకున్నారు.

జడ్పీ హైస్కూల్ తనిఖీ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం డిఇఒ ప్రసాద్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు 15వ తేదీ అనంతపురంలో నిర్వహించే పరేడ్‌లో పాల్గొనేందుకు పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థినీ, విద్యార్థులు చేస్తున్న రిహార్సిల్స్‌ను చూసి హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి హెచ్‌ఎం అపర్ణ, వెంకటేశులు, రికార్డు అసిస్టెంట్ రమేష్, కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు చల్లా కిరణ్ చౌదరి, శివమ్మ పాల్గొన్నారు.

సీమలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

పజాశక్తి-అనంతపురం సిటీ

రాయలసీమలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని రైతు సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ‘రాయలసీమ ప్రాజెక్టులు-పరిష్కార మార్గాలు’ అంశంపై సమావేశం నిర్వహించారు. దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులు ప్రారంభించి 37 ఏళ్లయినా నేటికీ పూర్తి కాలేదన్నారు. వాటిని పూర్తి చేసి ఉంటే 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరంది రాయలసీమ సస్యశ్యామలం అయ్యేది అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తీవ్ర మైన కరువు పరిస్థితులు ఏర్పడడంతో 4 లక్షల మంది రైతు కూలీలు పట్టణాలకు వలస వెళ్లారని, 20 ఏళ్లలో 3 వేలమంది రైతు కూలీలు, ఒక్క ఏడాదిలోనే 80 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, జిల్లా రైతాం గాన్ని ఆదుకోవాలని కోరారు. సమావేశంలో రామ్ కుమార్, శ్రీనివాసులు, అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రకాష్, రామ కృష్ణారెడ్డి, శేషాద్రిరెడ్డి, సుధాకర్, వేమన పాల్గొన్నారు.

HON'BLE PRL. FAMILY COURT AT: RAICHUR
M. C. No:- 81/2025
Sri.P.Rajesh V/s Smt.Thilothamma @P.Girija
To,
Smt. Thilothamma @ P. GirijaD/o Raju Gopal, W/o P. RajeshAged about: 36 years, Occupation: Assistant Teacher in Shri A V R English Medium School, Near Bus Stand, Uravakonda-515812 Tq: Urvakonda, Dist: Ananthapur (Andhra Pradesh State)Mob.No.9908448958
AND
Home Address:
Smt. Thilothamma @ P. Girija D/o Raju Gopal, W/o P. Rajesh Aged about 35 years, Occupation: Assistant Teacher R/o H.No. 11-231, Kalava Gadda Street, Pamidi -515774 (V), Tq:Gotty:Dist: Ananthapuramu (Andhra Pradesh State) Mob.No.9908448958

Publication

The above named Petitioner has filed divorce petition against respondent U/sec. 13(1) (a) (1b) of Hindu marriage act 1955 for Seeking relief of Divorce /dissolution of Marriage. The Petitioner presented divorce petition case No. MC No. 81/2025.

In the above said case You hereby informed to appear before this Hon'ble court and regarding divorce petition answer eighter in-person through Advocate who could be abide to answer the materials thereon on dated 12/09/2025 at about 11 AM before this Hon'ble court, on which you oppose this petition matter thereon, in case of your failure to appear thereon, the matter will taken up heard and considered and proceed there on in accordance with law, by placing upon ex-parte. Given under my hand and seal of the court on this 11th day of August 2025.

NOTE: Re-publication Please correction with date 11/09/2025, the correct date is 12/09/2025.

(By order of this Court)

Krishna Bhat Advocate for petitioner | **Smt. Annapurana Patil** Chief Ministerial Officer Prl. Family court at Raichur.

చౌక బియ్యం పట్టివేత.. రైస్ మిల్లు సీజ్

ప్రజాశక్తి-యాడికి

స్థానిక పెద్దపేట లింక్ రోడ్డు వద్ద ఉన్న రైస్‌మిల్లులో పెద్దఎత్తున చౌక బియ్యాన్ని స్వాధీనం చేసుకుని మిల్లును సీజ్ చేసినట్లు సిఐ ఈరన్న, సిఎస్‌డిటి మల్లేష్ తెలిపారు. స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వారు విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎఎస్పీ రోహిత్ కుమార్‌చౌదరికి అందిన సమాచారం మేరకు పోలీసు, రెవెన్యూ అధికారులు ఈ నెల 10వ తేదీ వేకువజామున 4 గంటల సమయంలో స్థానిక పెద్దపేట లింక్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టా మన్నారు. ఆ సమయంలో లారీ, బోలెరో, ఆటోలో అక్రమంగా తరలిస్తున్న చౌక బియ్యాన్ని గుర్తించామ న్నారు. ఆ వాహనాల డ్రైవర్లు ఇచ్చిన సమాచారంతో బండిమేకల బలరాముడుకు చెందిన పెద్దపేట లింక్ రోడ్ వద్ద ఉన్న రైస్‌మిల్లులో సోదాలు చేయగా 270.940 టన్నుల చౌక బియ్యం పట్టుబడింద న్నారు. దీంతో రైస్‌మిల్లును సీజ్ చేసి చౌకబియ్యాన్ని రెవెన్యూ అధికారుల ద్వారా గుంతకల్లు బఫర్ గోడౌన్‌కు తరలించామన్నారు. ఇందులో ప్రధాన నిందితుడు బండిమేకల బలరాముడు పరారీలో ఉన్నాడని, మిగిలిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారితో పాటు ఎఎస్ఐ వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ శివ, రంగనాయకులు, సూర్యనారాయణ, రామాంజనేయులురెడ్డి పాల్గొన్నారు.

రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

కళ్యాణదుర్గం టౌన్ : ప్రభుత్వం ఇచ్చే రాయితీలను పండ్ల తోటల రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ దిశగా రైతులను చైతన్య పరచాలని ఉద్యానవన అధికారులు కృష్ణతేజ, గౌసియా హార్టికల్చర్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక డివిజన్ కార్యాలయంలో బుధవారం 6 మండలాల హార్టికల్చర్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రోత్సాహకంలో భాగంగా వివిధ రాయితీలు కల్పిస్తుంద న్నారు. కొత్తతోటల విస్తరణ, ఫారం పాండ్లు, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్‌మెంట్ కింద ప్యాక్‌హౌస్, కోల్డ్‌రూమ్స్, కోల్డ్ స్టోరేజీ, సోలార్ డ్రయర్స్, రైపెనింగ్ ఛాంబర్స్ తదితర రకాల పథకాలకు 40 నుంచి 50 శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. ఖరీఫ్‌లో సాగైన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని, లేనిచో ప్రభుత్వ రాయితీలు, పంట బీమా, ఇతర నష్టపరిహారం అందవన్నారు.



ఆశాలతో కలిసి కేక్ కట్ చేస్తున్న నాగమణి,

‘ఆశాలు పోరాడి సాధించుకున్నారు’..

గుంతకల్లు : ఆశా వర్కర్లు పోరాడి తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకున్నారని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు తెలిపారు. ఆశా వర్కర్ల వినతి మేరకు పలు సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో బుధవారం స్థానిక హంపిరెడ్డి భవనంలో ఆశా వర్కర్లు కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటాలతో గ్రాట్యుటీ, వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు, ఉద్యోగ విరమణ 62 ఏళ్లకు పెంపుపై జిఒ-94ను సాధించుకున్నార న్నారు. కార్యక్రమం లో ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకురాలు భాగ్య, సిఐటియు నాయకులు బాషా, తిమ్మప్ప, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

యాడికి : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని తహశీల్దార్ ప్రతాపరెడ్డి సూచించారు. స్థానిక పిహెచ్‌సి ఆవరణలో బుధవారం ఆయన మొక్కలు నాటారు. పిహెచ్‌సి కాంపౌండు బయట ఖాళీ స్థలంలో సామాజికవేత్త ధ్రువ నారాయణ సొంత ఖర్చులతో కంచె ఏర్పాటు చేశారు. నాటిన మొక్కలను కాపాడడానికి కంచె ఏర్పాటు చేసిన ధ్రువ నారాయణను తహశీ ల్దార్, ఆసుపత్రి సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో వైద్యులు పరమేష్, సాయి సుమంత్‌రెడ్డి, ఆర్ఐ కిష్టప్ప, విఆర్‌ఒ దామోదర్‌నాయుడు, సూపర్వైజర్ రామ్‌ప్రసాద్ గౌడ్, మద్దిలేటి, పాల్గొన్నారు.

17న కంటి వైద్య శిబిరం

పామిడి : స్థానిక శ్రీబావసార క్షత్రియ కళ్యాణ మండపంలో ఈ నెల 17వ తేదీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్‌లు-2, ఫొటోలు-2 తీసుకురావాల న్నారు.

ఉచిత వైద్య శిబిరం

నార్పల: కిమ్స్ సవీరా ఆసుపత్రి సహకారంతో సర్పంచి సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సిద్ధరాచర్ల గ్రామ రైతు సేవా కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో వైద్య నిపుణులు ప్రజలకు బిపి, షుగర్, ఈసీజీ, టుడి ఎకో, కంటి పరీక్షలు చేశారు. శిబిరంలో డాక్టర్ నితీష్‌కుమార్, డాక్టర్ ఇర్ఫాన్, హాస్పిటల్ మేనేజర్ అరీఫ్, పంచాయతీ కార్యదర్శి కుళ్లాయప్ప, సచివా లయ సిబ్బంది, గ్రామస్తులు నాగిరెడ్డి, కిష్టప్ప, తిరుపాలు, సూరప్ప, చాకలి వెంకటేష్ పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం


శింగనమల : మండలంలోని తరిమెల పిహెచ్‌సిలో బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ గర్భిణులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు ఇచ్చారు. సుమారు వంద మంది గర్భిణులకు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, సర్పంచి ఓబులేసు ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమ్మ, సిబ్బంది గ్రేసీ లలిత, చంద్రశేఖర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్‌నర్స్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌కు అభినందనలు

నార్పల : రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ గా నంద్యాల పార్లమెంట్‌కు చెందిన టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ కూటమి నియమితులయ్యారు. దీంతో బిసి సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంసల ప్రదీప్‌కుమార్ ఆచారి హర్షం వ్యక్తం చేస్తూ పార్వతమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రదీప్‌ఆచారి మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా ఒక మహిళను ఎంపిక చేయడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలి

ఉరవకొండ : బ్యాంకులు కౌలు రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, వెంకటేశులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ మహబూబ్‌బాషాకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 200 మంది కౌలు రైతులు దేవాలయ భూములను సాగు చేస్తున్నారన్నారు. వారు రుణాలు పొందాలంటే రెవెన్యూ అధికారులు పోర్టల్ ఇంటిగ్రేషన్ చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు శీనప్ప, కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు